
10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in

మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 241
పేజీలు : 3
శుక్రవారం 03.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook





పట్టభద్రులందరికీ ఉద్యోగాలు,

• మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు

# యువతకు వడ్డీ లేని రుణాలు

## కేరళం ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అధికార, విపక్షలు

**టీ మీడియా, ఏప్రిల్ 2, కొచ్చి :** కేరళం 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎల్?డీఎఫ్- విపక్ష యూడీఎఫ్ కూటములు తమతమ మేనిఫెస్టోను విడుదల చేశాయి. కోజికోడ్?లో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమం నుంచి ముఖ్యమంత్రి పినరయి విజయన్ తమ కూటమి లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. మొత్తం 60 పాయింట్లతో రెండు వాల్యూమ్?లుగా డాక్యుమెంట్?ను విడుదల చేశారు. ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు, సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముందుకెళ్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళా సాధికారతకు తమ పార్టీ ప్రాధాన్యతను కొనసాగిస్తుందని, ఈ సందర్భంగా కుటుంబశ్రీ పాత్రను ముఖ్యమంత్రి విజయన్ ప్రముఖంగా ప్రస్తావించారు.

### ఎల్‌డీఎఫ్ మేనిఫెస్టోలో కీలక అంశాలు

సంక్షేమ పింఛన్లు రూ. 3,000కు పెంపు.వృద్ధులకు, మంచానపడిన రోగులకు మెరుగైన సంరక్షణ.ప్రస్తుత విద్యా సంవత్సరంలో 60,000 మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం.రాష్ట్రంలోని పట్టభద్రులందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ..యువతను వ్యాపారాల్లో ప్రోత్సహించేందుకు వడ్డీ లేని రుణాల మంజూరు.50 శాతం ఉద్యోగాలను మహిళలకు కేటాయింపు.ఐదేళ్లలో పారిశ్రామిక రంగంలో రెండు లక్షల కోట్ల పెట్టుబడి.సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ పథకం - అపరిమిత వైద్య ప్రయోజనాలు అందించడం.పౌరసత్వ చట్టంపై ఉన్న ఆందోళనలను పరిష్కరించడానికి నివాసయోగ్యతా కార్డుల జారీ.పాత్రికేయుల సంక్షేమ నిధి - పాత్రికేయులకు పింఛను.ఐదేళ్లలో శబరిమల మాస్టర్ ప్లాన్ పూర్తి.ఇడుక్కి, వయనాడ్, కాసరగోడ్, కుట్టనాడ్ మరియు తీర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు కొనసాగింపు.తిరువనంతపురం, కోజికోడ్ నగరాల్లో మెట్రో.జీతభత్యాలు, పెన్షన్లకు సంబంధించిన సంస్కరణల అమలు.అన్ని రేషన్ దుకాణాలను ' స్టోర్స్'గా మార్చే ప్రణాళిక.ప్రతి వార్డులోనూ 'ఫిట్‌నెస్ సర్కిల్స్' ఏర్పాటు. ప్రతీ ఇంటి నుంచి 30 నిమిషాల పరిధిలో ఒక ఆటస్థలం, పార్కు లేదా జిమ్ ఏర్పాటువిద్యుత్ రంగంలో ప్రస్తుతం ఉన్న 1003 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని, 2030 నాటికి 4,000 నుంచి 5,000 మెగావాట్లకు పెంచడమే లక్ష్యంఉద్యానవన పంటలకు నూతన కార్యాచరణ ప్రణాళిక- పాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిమరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష కూటమి యూడీఎఫ్ కూడా ఓటర్లపై వరాల జల్లు కురిపించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, సంక్షేమ పింఛన్లను రూ. 3,000కు పెంచడం, కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలకు నెలకు రూ. 1,000 ఆర్థిక సహాయం అందించడం వంటి హామీలను ఇచ్చింది. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ నాయకుడు వీడీ సతీసన్ తమ మేనిఫెస్టోను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

### యూడీఎఫ్ మేనిఫెస్టో కీలక అంశాలు

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు,సంక్షేమ పింఛన్లను రూ. 3,000కు పెంపు,రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా పథకం,చిన్న వ్యాపారులకు రూ. 5 లక్షల వడ్డీ లేని రుణం,వయనాడ్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు,ఆశా, అంగన్‌వాడీ కార్మికుల వేతనాల సవరణ,కళాశాలల్లో ర్యాగింగ్‌ను అరికట్టడానికి 'సిద్ధార్థ్ ర్యాగింగ్ నిరోధక చట్టం',మత్స్యకారుల కోసం ఒక ప్రత్యేక ఉప-ప్రణాళికను అమలు,మత్స్యకారులకే సముద్రంపై హక్కులు దక్కేలా చూడడం,చేపల వేట పడవలు, ఆటో- టాక్సీ కార్మికులకు ఇంధన రాయితీ,డయాలసిస్ చికిత్స పూర్తిగా ఉచితం,వృద్ధ మహిళల కోసం అంగన్‌వాడీ నమూనాలో అమ్మవాడి పథకం,మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం షీ హాస్పిటల్స్, దివ్యాంగులకు సామాజిక భద్రతా పింఛనులో అదనంగా 25 శాతం అందించడం.

### త్రిముఖ పోటీ

కాగా, పినరయి విజయన్ నేతృత్వంలోని వామపక్ష కూటమి వరుసగా మూడోసారి అధికారం దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇక పదేళ్ల నిరీక్షణకు తెరదించి ఈసారి ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉవ్విళ్లూరుతోంది. ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ విజయంతో జోష్?లో ఉన్న బీజేపీ ఈ ఎన్నికల్లో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆశిస్తోంది. 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఒకే విడతగా ఈనెల 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 04న ఫలితాలు వెల్లడించనున్నారు.

## అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం

### రాష్ట్రపతి ఆమోదముద్రే తరువాయి



**టీ మీడియా, ఏప్రిల్ 2 , ఢిల్లీ బ్యూరో :** ఏపీ రాజధాని అమరావతికి రాజ్యసభ జై కొట్టింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేసింది. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై పెద్దలసభలో జరిగిన సుదీర్ఘ చర్చలో వైసీపీ మినహా అన్ని పార్టీల ఎంపీలూ మనస్ఫూర్తిగా మద్దతు పలికాయి. మూజువాణి ఓటుతో రాజ్యసభ బిల్లును ఆమోదించింది. ఇక రాష్ట్రపతి ఆమోదం పొందగానే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి రాజముద్ర పడటం లాంఛనమే కానుంది.

### అంతర్జాతీయ నగరంగా

అమరావతికి చట్టబద్ధతకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, ఆప్, తృణమూల్, బీజేడీ, జేడీయూ, ఆర్?జేడీ, బీఆర్?ఎశ్, ఉద్ధవ్ శివసేన పార్టీల ఎంపీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. అమరావతిపై దేశం మొత్తం ఏకతాటిపై నిలవగా రాష్ట్రానికే చెందిన వైసీపీ మాత్రం వ్యతిరేకంగా నిలిచింది. లోక్‌సభలోనూ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడిన ఆ పార్టీ సభ్యులు అదే వైఖరిని పెద్దలసభలోనూ అవలంబిస్తూ రాజ్యసభ నుంచీ వాకౌట్ చేశారు.బిల్లుపై అన్ని పార్టీల సభ్యుల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, తెలుగువారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం

### ఇండియాపై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి ప్రశంసలు



**టీ మీడియా, ఏప్రిల్ 2 , ఢిల్లీ బ్యూరో:** భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి ప్రశంసలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 3లో..

## విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే

### రాజ్యసభలో తెలంగాణ ఎంపీల డిమాండ్



**టీ మీడియా, ఏప్రిల్ 2 , ఢిల్లీ బ్యూరో :** రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలుకాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే

విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు చేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్నా ఆ గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల విధాన పక్షవాతం, కపటత్వం ఎలా ఉందంటే అప్పటి ముఖ్యమంత్రి మూడు రాజధానుల కోసం చేసిన డిమాండ్‌ను వీరు సమర్థించారు. అది ఎక్కడైనా విన్నారా? దీనివల్ల 12 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయింది. జాతీయ సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అవి పూర్తిగా ఏర్పడ్డాయా? దుగరాజపట్నంలో ప్రధాన ఓడరేవు నిర్మిస్తామని వాగ్దానం చేశారు. కానీ అది నెరవేరలేదు. కడపలో ఉక్కు కర్మాగారం అదృశ్యమైంది. రైల్వే జోన్ హామీ దశాబ్దం తర్వాత ఇప్పుడు కుంటుకుంటూ వస్తోంది. 1.42 లక్షల కోట్ల రూపాయల ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ జరగలేదు. విద్యుత్ బకాయిల వివాదం పరిష్కారానికి ఒక తటస్థ విభాగం అవసరం. ఇంతవరకు ఏమీ చేయలేదు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు తక్కువ నీరు అందుతోంది. మేము ఆంధ్రకు నీరు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం లేదు. షెడ్యూల్ 8లోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల ఏర్పాటు తెలంగాణకు పూర్తి చేయలేదు. తెలంగాణలోని రామగుండం ప్లాంట?.. తెలంగాణ ప్రభుత్వం, ఎన్టీపీసీ మధ్య స్పష్టమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం లేకపోవడం వల్ల నిలిచిపోయింది. తెలంగాణకు వాగ్దానం చేసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు" - రేణుకా చౌదరి, కాంగ్రెస్ ఎంపీ

### హామీలు అమలు చేయాలని డిమాండ్

కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం


రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు.సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారని ప్రశ్నించారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారని, దస్త్రాలు పట్టుకుని సోనియాగాంధీ ఇంటికి కేసీఆర్ వెళ్లారని పేర్కొన్నారు.

# మాజీ ప్రజాప్రతినిధి బావమరిది ఒత్తిడి

## నాలా భూమికి అధికారుల పట్టా

**టీ మీడియా, ఏప్రిల్ 2 , సూర్యాపేట :**

నాలా అనుమతులు జారీ అయ్యాయి. వ్యవసాయ భూమిని వెంచర్ వేసి విక్రయించేశారు. భూమి రిజిస్ట్రేషన్లు కూడా పూర్తి అయ్యాయి. అక్కడ వ్యవసాయ భూమి మచ్చుకైనా లేదు. అయినప్పటికీ అధికారులు భూ భారతిలో ఆ భూమికి పట్టా పాసు పుస్తకాలు జారీ చేసేశారు. రెవెన్యూ అధికారులు భూ భారతి పోర్టల్‌కు మస్కా కొట్టిన చేసిన ఈ వ్యవహారం ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.




**దొడ్డిదారిన మార్చారన్న చర్చ**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి బావమరిది ఒత్తిడి చేయడంతో 'ప్రత్యేక' శ్రద్ధ తీసుకున్నట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. ఆ ప్రజాప్రతినిధి చక్రం తిప్పి కొందరు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు సమాచారం. రూ.కోట్ల విలువైన భూమి కావడంతో అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. అక్రమాలకు తావులేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పోర్టల్ తీసుకువచ్చినా హక్కుల మార్పిడి సందర్భంగా విచారణ చేయాలన్న చట్టంలోని నిబంధనలు అమల్లోకి రాకపోవడంతో కొందరు అధికారులు ఇలాంటి వాటికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సూర్యాపేట శివారులో రూ.కోట్ల విలువ ఉన్న భూమి కావడంతో ఆ భూమి హక్కులను దొడ్డిదారిన మార్చారన్న చర్చ జరుగుతోంది. దీనిపై బాధితులు హైదరాబాద్ నగరంలోని భూ పరిపాలన ప్రధాన కార్యాలయంలో బుధవారం కంప్లైంట్ చేశారు.

**లేఅవుట్ వేసి వెంచరుగా మార్చి**

సూర్యాపేట మండల పరిధిలోని సర్వే నంబరు 71/3లోని 2.34 ఎకరాల భూమి ఉంది. కోదాటి ఆండాళమ్మ నుంచి ఈ భూమి చేతులు మారుతూ కొండపల్లి వెంకటరెడ్డి, బొలిశెట్టి శ్రీరాములు, కొరివి వీరన్న, ధారవత్ భిక్షం ఇలా నలుగురు యజమానుల పేర్లపైకి చేరింది. యఫ్/13036/09, 10/02/2009 దస్త్రాలతో యాజమాన్య హక్కుల మార్పిడి జరిగింది. వారు వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ ఫీజు చెల్లించి వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారు. ఆ భూమిలో లేఅవుట్ వేసి వెంచరుగా మార్చి ప్లాట్లను అమ్ముతున్నారు.ఆధారాలతో కలెక్టర్?కు సమర్పించిన బాధితులు : మరోవైపు 2024 సంవత్సరంలో ఆండాళమ్మ మనవడు శ్యాంసుందర్ పేరుతో వారసత్వ బదిలీ కింద ఈ భూమికి భూ భారతి పోర్టల్లో హక్కులు మార్చారు అధికారులు. తిరిగి ఈ సంవత్సరం జనవరిలో ఒక ఎకరా విస్తీర్ణాన్ని మరొకరి పేరు మీద భూ భారతిలో రిజిస్ట్రేషన్ చేశారు. నిజానికి క్షేత్రస్థాయిలో వ్యవసాయ భూమి లేకున్నా పోర్టల్లో మార్పిడి చేసేశారు. నలుగురు బాధితులు వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు కంప్లైంట్ చేశారు. 2025 సంవత్సరం అక్టోబరు 13న బాధితులు జిల్లా కలెక్టర్‌కు ఆధారాలను సమర్పించారు. అనంతరం తదుపరి లావాదేవీలు జరగకుండా చూడాలని కోరారు. కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోకు పంపారు. అయినప్పటికీ ఈ సంవత్సరం జనవరి నెలలో వేరే వ్యక్తులకు భూమిని రిజిస్ట్రేషన్ చేసేశారు.

**పరిష్కారం ఎక్కడ?**

ఈ ఘటన భూ రికార్డుల నిర్వహణలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. డిజిటల్ పోర్టల్ ఉన్నప్పటికీ, సరైన ధృవీకరణ లేకపోతే అక్రమాలు ఆగవని ఇది నిరూపిస్తోంది. ముఖ్యంగా హక్కుల మార్పిడి సమయంలో క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి చేయడం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. అలాగే, ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలి.భూ భారతి వంటి ఆధునిక వ్యవస్థలు పారదర్శకతకు మార్గం చూపాలి గానీ, అక్రమాలకు వేదిక కావడం ఆందోళనకరం. సూర్యాపేట ఘటన ప్రభుత్వం, అధికార వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజల విశ్వాసం నిలబడుతుందని పలువురు అంటున్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

**టీ మీడియా ఏప్రిల్ 2, టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గ్రామ సర్పంచ్ శ్రీ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్‌గా స్థానిక ఎమ్మార్వో తులసి రామ్ హాజరయ్యారు.

**ఉత్సాహంగా ప్రారంభమైన సభ**

ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పంపిన సందేశాన్ని గ్రామస్థులకు చదివి వినిపించారు.పథకాలపై అవగాహనఈ సందర్భంగా సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ప్రభుత్వ పథకాల వల్ల గ్రామంలో చేకూరిన లబ్ధిని ఆయన వివరించారు. ఈ క్రమంలో లబ్ధిదారులు కూడా మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్న అధికారులు,నాయకులు:ఈ సభలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, జిపిఒ శేఖర్, ఉప సర్పంచ్ మాధవి నాగభూషణం, వార్డు సభ్యులు శ్రీశైలం, కరీం, భూషణం పాల్గొన్నారు. అలాగే నాయకులు రవిశంకర్, నర్సింలు, పెంటయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాందాస్, ధనంజయ, ప్రముఖులు అందోల్ కిష్టయ్య, విట్టల్, శ్రీను, ముద్దాపురం శ్రావణ్, కాసాల అర్జున్, గంగన్న, షాబుద్దీన్, జమీర్త దితరులుపాల్గొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, స్వయం సహాయక సంఘాల మహిళలు, పాత్రికేయ మిత్రులు మరియు గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. చివరగా, గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బొడ్మట్ పల్లి ప్రజల తరఫున సర్పంచ్ అవినాష్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిధుల కేటాయింపులో వివక్ష వద్దు

• దాదాయపల్లి పాలకవర్గం

**టీ మీడియా ఏప్రిల్,2 టేక్మాల్ ప్రతినిధి:**




గ్రామాల అభివృద్ధికి అన్ని పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించాలని, పక్షపాతం చూపకుండా అధికారులు, నాయకులు సహకరించాలని టేక్మాల్ మండల పరిధిలోని దాదాయపల్లి గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం డిమాండ్ చేశారు. నిధుల పంపిణీలో తమ గ్రామానికి జరుగుతున్న అన్యాయంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.అభివృద్ధికి నోచుకోని గ్రామంగ్రామంలో అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడంతో గ్రామం అభివృద్ధిలో వెనుకబడిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాల కల్పనలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.మహిళా భవనంపై వివక్షమండలంలోని ఇతర గ్రామాల్లో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, దాదాయపల్లికి మాత్రం రూపాయి కూడా విడుదల చేయలేదని పాలకవర్గం పేర్కొంది. ఈ వివక్ష గ్రామాభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని వారు వాపోయారు.నిరసనగా గ్రామ సభ బహిష్కరణతమ గ్రామానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" గ్రామ సభకు హాజరుకాకూడదని పాలకవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. నిరసనలో భాగంగా ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారుతమ గ్రామానికి నిధులు మంజూరు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ సమావేశాలు నిర్వహించరు.నిధులు కేటాయించిన తర్వాతే గ్రామ సభలు, ఇతర అధికారిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.అభివృద్ధి పనుల కోసం అధికారులు సానుకూలంగా స్పందిస్తే పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులు

**టీ మీడియా ,ఏప్రిల్ 2, పెబ్బేరు :**



గురువారం పెబ్బేరు పట్టణంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి లోమున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకు గర్వకారణమైన వీరయోధుడు ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అరిపించారు అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగాలు ధైర్యసాహసాలు ఎల్లప్పుడూ మనకు ప్రేరణగా నిలుస్తాయి ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవలో ముందుకు సాగుదాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మండల పట్టణ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు, శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో సురగౌని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుల ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు డి.శ్రీకాంత్, గౌడ సంఘం నాయకులు సుదర్శన్ గౌడ్ ,రామన్ గౌడ్, నరేష్ గౌడ్ , కిరణ్ గౌడ్ , భాస్కర్ గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్

**టీ మీడియా, ఏప్రిల్ 2 ,పెబ్బేరు:**



గురువారం పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తోమాలపల్లె సర్పంచ్ జి అశోక్ కుమార్ అన్నారు గ్రామంలో పేదలకు హాస్పటల్ ఖర్చు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది బి లచ్చా గౌడ్ కు 24000 రూపాయలు మర్యాద స్వరూప నరేష్ కుమార్ రెడ్డికి 39000 రూపాయలు బోయ సుగుణమ్మ కు 50000 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఉప సర్పంచ్ రాంబాబు మాజీ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రంగన్న యాదవ్ అంజి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**టీ మీడియా ఏప్రిల్ 2 ,పెబ్బేరు :**



మండలం లోని బునియాదిపురం గ్రామంలో రైతుల పశువుల ఆరోగ్యం దృష్ట్యాగాలికుంటు వ్యాధులకు ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులువనం సహదేవుడు గుడిసె రాజు గుంటి సత్యం మారమోని రమేష్ మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులులైవ్ స్టాక్ అసిస్టెంట్ శివరైతులు జంపన్న రమేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం

• టేక్మాల్‌లో 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రారంభం

**టీ మీడియా ,ఏప్రిల్ 2, టేక్మాల్ ప్రతినిధి:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం టేక్మాల్ మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే కాకుండా, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఈ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. మార్చి 6న ప్రారంభమైన ఈ ప్రణాళిక జూన్ 12 వరకు కొనసాగనుంది.ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిప్రభుత్వం అందిస్తున్న 'ఆరు గ్యారెంటీల'ను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఈ ప్రణాళిక ఒక వరంగా మారనుంది. కేవలం పథకాలే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మెరుగుపరచడం మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమన్వయంటేక్మాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి (డిపిఒ) యాదయ్య గారు పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ గారు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య, వివిధ వార్డుల ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.భాగస్వామ్య పక్షాలుఈ బృహత్తర కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు రాజకీయ నేతలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు.మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ మజహర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ ఆశల సాగర్, బీజేపీ నాయకులు ఎల్లుపేట్ రాజు, భోగం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఏవో మంజుల నరసింహులు, హెల్త్ సూపర్వైజర్ భూదేవి, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీటీచర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.గ్రామస్తుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపడం ఈ ప్రగతి ప్రణాళిక విశేషం. వార్డు సభ్యులు శివ గౌడ్, ప్రభ, భాగ్యలక్ష్మి, భోగం శ్రీలత, వీరేశం, ఎర్రోళ్ల రమేష్, బాలకృష్ణ తదితరులు తమ వార్డుల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే 99 రోజుల్లో టేక్మాల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విజయవంతమైన గ్రామసభ

**టీ మీడియా ,ఏప్రిల్ 2, పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు గ్రామసభ ను నిర్వహించడం జరిగింది ఈ సభకు సభ అధ్యక్షత వహించిన సర్పంచ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడమే కాకుండా మనం చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలు రచించుకోవడానికి ఈ గ్రామసభ చక్కని వేదిక అని చెప్పారు అలాగే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకెళతామని తెలియజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ రాఘవేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ టి ఐ వసంతరావు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ రెడ్డి ఉప సర్పంచ్ రాంబాబు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఉపాధి హామీ టి ఏ పుష్పలత లైన్మెన్ కిట్టు పంచాయతీ కార్యదర్శి వీరేష్ గ్రామ నాయకులు రంగన్న యాదవ్ శ్రీనివాసులు అంజి సతీష్ మహేష్ అశోకు విద్యా కమిటీ చైర్మన్ చిట్టెమ్మ ప్రధానోపాధ్యాయురాలు కీర్తి అంగన్వాడి టీచర్ విమలమ్మ బుక్ కీపర్ శ్రీను వార్డు మెంబర్లు గ్రామ మహిళా సంఘాల సభ్యురాళ్ళు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ భవనానికి మరమ్మత్తులు ఎప్పుడు

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**




గత ప్రభుత్వంలో వచ్చిన 22 కోట్లు ఎప్పుడు ఖర్చు చేస్తారు. కొత్తగా మీరెంత తెచ్చారో ప్రజలు చెప్పాలి. త్వరగా పనులు మొదలు పెట్టాలని , అదనంగా మరొక 20 కోట్లు తెస్తేనే సరిపోతుందని అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. 2021 సంవత్సరం నుండి రాజప్రసాదం (పాలిటెక్నిక్ భవనం) కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక దాదాపు మూడు సంవత్సరాలు పోరాటం చేస్తే పోరాటం చేసి సాధించిన విజయంలో భాగంగా గత ప్రభుత్వంలో ఇరవై రెండు కోట్లు వచ్చాయి. కానీ 8 కోట్ల 90 లక్షలకు టెండర్ అయి ఉన్న సమయంలో ఎలక్షన్లు జరిగి కొత్త ప్రభుత్వం వచ్చిందని, టెండర్ క్యాన్సిల్ చేస్తే అవి వెనక్కి పోయాయని మళ్లీ జీవో నెంబర్ మార్చి తెస్తానని చెప్పిన ఎమ్మెల్యే కానీ రెండున్నర సంవత్సరాలు అయిపోయిన ఇంకా రాజప్రసాదం పనులు ప్రారంభం కాకపోవడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి పత్రికల ద్వారా విజ్ఞాపన చేస్తూ, వెంటనే పనులు మొదలుపెట్టించాలని అదనంగా మరొక 20 కోట్లు తెప్పించాలని కోరారు. దీంట్లో అఖిలపక్ష ఐక్యవేదిక చేసిన పోరాటాన్ని తక్కువ చేసి చూపడం సరికాదని, మేము చేసిన పోరాటం వల్లనే 22 కోట్లు వచ్చాయన్న విషయం గుర్తు చేసుకోవాలని, ఈ ఫోటోల ద్వారా ప్రజలకు, నాయకులకు గుర్తు చేస్తున్నామనీ రాజప్రసాదం మరమ్మత్తులు త్వరగా మొదలుకాక పోతే మళ్లీ ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. అలాగే గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంలో పాల్గొన్న నాయకులు డాక్టర్ సతీష్ యాదవ్ వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, శ్రీనివాసులు, రామస్వామి, మైబూస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులో తూకంలో మోసం

• కిలో బియ్యం కాజేస్తున్న డీలర్

**టీ మీడియా, ఏప్రిల్ 1: టేక్మాల్ ప్రతినిధి:**



పేద ప్రజల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. రేషన్ దుకాణాల్లో తూకాల్లో మోసాలకు పాల్పడుతూ, డీలర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తుండటంతో నిరుపేద లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దారుణమైన వైనం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో వెలుగుచూసింది.ఘటన వివరాల్లోకి వెళ్తే..వేల్పుగొండ గ్రామంలో సుమారు 600 వరకు రేషన్ కార్డులు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం.. గ్రామీణ ప్రాంత లబ్ధిదారులకు ప్రతి నెల 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి. ప్రస్తుతం మూడు నెలలకు సరిపడా సరుకులను అందించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, స్థానిక రేషన్ డీలర్ నిర్లక్ష్యం మరియు అక్రమాలు పరాకాష్టకు చేరాయి.రేషన్ షాపులో ఎలక్ట్రానిక్ కాంటా సెట్టింగ్‌లో మార్పులు చేయడంతో పాటు, తూకం వేసే సమయంలో కాంటాపై 500 గ్రాముల బరువున్న గోనె సంచిని వేస్తున్నారు. దీనివల్ల ప్రతి రేషన్ కార్డుపై సుమారు 1 కిలో తరుగు వస్తోంది. ఇలా వందలాది కార్డులపై కిలోల కొద్దీ బియ్యాన్ని డీలర్ పక్కదారి పట్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రంగంలోకి దిగిన సర్పంచ్, కార్యదర్శి లబ్ధిదారులు ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ నిరుడి దాస్, మరియు గ్రామ కార్యదర్శి రాఘవేంద్రర్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం వారు రేషన్ షాపును ఆకస్మికంగా సందర్శించగా.. ఎలక్ట్రానిక్ కాంటా తూకంలో మోసం జరుగుతున్నట్లు వాస్తవాలు వెలుగుచూశాయి. కాంటాపై గోనెసంచి వేసి తూకం వేస్తున్నట్లు వారు నిర్ధారించారు. దీనిపై డీలర్‌ను వివరణ కోరగా.. గత ఏడాది కాలంగా తాము ఇలాగే తూకం వేస్తున్నామని సమాధానం ఇవ్వడం గమనార్హం. బహిరంగంగానే తూకం మోసం జరుగుతున్నట్లు తేలడంతో, ఉన్నత స్థాయి అధికారులు స్పందించి సదరు డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వేల్పుగొండ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..



## ధనురలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

**టీ మీడియా ఏప్రిల్ 2, టేక్మాల్ ప్రతినిధి:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఈరోజు టేక్మాల్ మండల లో ధనుర గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రజల గొంతుకను నేరుగా అధికారులకు వినిపించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది.

ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో చర్చా వేదిక

ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ లలిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందడమే తమ లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ శ్రవణ్, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ నర్సింహా రెడ్డి పాల్గొని గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపుగ్రామ కార్యదర్శి గౌష్య బేగం ఏ ఈ ఓ హరీష్ నేతృత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వ్యవసాయం: రైతులకు అందుతున్న రాయితీలు, విత్తనాల లభ్యతపై ఏ ఈ ఓ హరీష్ అవగాహన కల్పించారు.మౌలిక సదుపాయాలు: డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, మరియు సిమెంట్ రోడ్ల అవసరాలపై వార్డు సభ్యులు అధికారులతో చర్చించారు.సంక్షేమ పథకాలు: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మరియు ఇతర ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సభలో వార్డు సభ్యులు నర్సింహా మేడి, ఎల్లయ్య, మల్లేశం, తుల్చమ్మ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించారు. తమ వార్డుల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కాలపరిమితిని కోరారు.గ్రామ సభలో వచ్చిన వినతులను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తామని, ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే గ్రామాల అభివృద్ధి

● డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ 2005 కన్నా ముందు జయన్న తిరుమలాపురం గ్రామం ప్రజలు వలసలు వెళ్లేవారని అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యాన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు వదలడంతో ఈ గ్రామ ప్రజలు పాడి పరిశ్రమ ,పంటలు పండించుకోవడంతో ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఉన్నప్పుడే జయన్న తిరుమలాపురం గ్రామంలో గ్రామపంచాయతీ, సబ్ స్టేషన్, బస్ షెల్టర్, వెటర్నరీ హాస్పిటల్, దేవాలయాల పునర్నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటివి నిర్మించుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక ఉచిత ఆర్టీసీ బస్సు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , రెండు లక్షల రుణమాఫీ, క్వింటాల్ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ హైడ్రా ద్వారా చెరువుల పునర్నిర్మాణం , డ్రగ్స్ ను అరికట్టుట, మహిళా సంఘాలకు వడ్డీ లేని



రుణాలు, 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. గ్రామంలో విద్యార్థులను తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో అనేక బెల్ట్ షాపులు ఉన్నాయి వాటిని మహిళలే బంద్ చేయించాలని మహిళలకు విన్నవించారు. సంగారెడ్డి లో రుద్రారం గ్రామం, వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మాచనూరు గ్రామాలు అభివృద్ధి చెందిన గ్రామాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో జయన్న తిరుమలాపురం గ్రామం అభివృద్ధి చెంది ఆదర్శ గ్రామంగా నిలవాలని గ్రామస్తులను కోరారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూగ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజా ప్రభుత్వం వాటిని పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇస్తామని అన్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి అనేక మంది రైతులు సానుకూలంగా ఉన్నారని భవిష్యత్తులో గ్రామ రైతులు ఆరోగ్యంగా ఆర్థికంగా నిలదొక్కుకోబోతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, గ్రామ సర్పంచ్ జ్యోతి గోపాల్, ఉపసర్పంచ్ రాజు, అమరేందర్ రెడ్డి,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం


**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా గ్రామీణా అభివృద్ధికి వచ్చే నాయకులను,ప్రజలను నిలదీయాలి.గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం,పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలు అనే నినాదం నిజం చేసిన మహానాయకుడు కె.సి.ఆర్ అని కె.సి.ఆర్ హయాములో గ్రామాలు వికాసంతో విరజిల్లాయని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కె.మాణిక్యం , మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి అన్నారు.కె.సి.ఆర్ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత పెంచడం వల్ల ప్రజలలో మానసిక స్థితి స్థిరంగా ఉండి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారని నమ్మి గ్రామాలలో ప్రకృతి వనాలు, పార్కును,వైకుంఠ ధామం,గ్రామీణ క్రీడా మైదానం వంటి వినూత్న సంక్షేమ పథకాలు చేపట్టారని వారు అన్నారు.పారిశుద్ధ్య కార్మికులను పెంచి ప్రతిరోజూ గ్రామం పరిశుభ్రంగా ఉంచారని 10లక్షల రూపాయలు కేటాయించి ట్రాక్టర్ కొనుగోలు చేస్తూ మంచి నీటి ట్యాంకర్ 1.50లక్షలతో ఏర్పాటు చేసి మొక్కలను కాపాడటమే కాక మంచి నీటి సరఫరా కోసం ఉపయోగించారనిగట్టు యాదవ్, అశోక్ , మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి అన్నారు.మన ఊరు మన బడి పేరుతో నూతన పాఠశాలలు నిర్మించడమే కాక శిథిలమైన పాఠశాలల్లో నిధులు కేటాయించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిన ఘనత కె.సి.ఆర్ ది అని అదేవిధంగా గ్రామాలలో సి.సి.రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రతి ఏటా 10లక్షలు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత కె.సి.ఆర్ గారికి చెందుతుందని వారు తెలిపారు.యుద్ధప్రాతిపదికన చెరువుల మరమత్తులు, వాటర్ షెడ్డులు నిర్మించి వ్యవసాయాన్ని కె.సి.ఆర్ పండుగ చేశారని అన్నారు. గ్రామాలను నిర్వీర్యం చేసి విధ్వంస పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి.గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలములో నిర్వహించకుండా గ్రామాలకు రాగి పైసా కూడా కేటాయించకుండా గ్రామాలను విధ్వంసం చేసిన నీరో చక్రవర్తి రేవంత్ రెడ్డి అని గట్టు యాదవ్ నందిమల్ల . అశోక్,మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి దుయ్యబట్టారు. రెండున్నర సంవత్సరాలు కాలయాపన చేసి న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తే బి.సి.రిజర్వేషన్లు అమలు చేయకుండా ఆధారా బాదరాగా ఎన్నికలు నిర్వహించి కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్న సి.ఎం గ్రామీణా అభివృద్ధి పేరిట గ్రామాలకు రావడం సిగ్గుచేటైన అంశం అని ఘాటుగా విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారు అనే అంశం మీద శ్వేతపత్రం విడుదల చేసి గ్రామీణా అభివృద్ధికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు డిమాండ్ చేశారు.రైతు కళ్లలో ఆనందం లక్ష్యంగా సాగిన కె.సి.ఆర్.పాలన. దేశానికి వెన్నుముక్క రైతు అలాంటి రైతు రాజు లాగా ఉండాలని కె.సి.ఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించారని దేశములో ఏ రాజకీయ నాయకుడు ఊహించని విధంగా రైతు బంధు,రైతు బీమా ఇచ్చి చూపిన నాయకుడు కె.సి.ఆర్ అని వారు కొనియాడారు 24గంటల కరెంట్, సకాలములో యూరియా అందించి,మద్దతు ధర,సాగు నీళ్లు అందించి వ్యవసాయాని పండుగ చేసిన ఘనత కె.సి.ఆర్ ది అన్నారు.కాంగ్రెస్ హయాములో కరెంట్ కోతలతో,యూరియా కొరతతో పంటలు ఎండి మద్దతు ధర లేక వ్యవసాయం పాడు పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. సమస్యలు గాలికి వదిలి ప్రచారం కోసం ఆర్భాటాలు చేయడం విడ్డూరమని గట్టు యాదవ్,నందిమల్ల. అశోక్,కె. మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి అన్నారు.గ్రామాలకు వచ్చే నాయకులను,అధికారులను ప్రజలు మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,కె.సి.ఆర్ కిట్టు,రైతు భరోసా, రైతు రుణ మాఫీ,వ్యవసాయ కూలీలకు రైతు భరోసా ఏమైందని నిలదీయాలని గట్టు యాదవ్ నందిమల్ల అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ధర్మా నాయక్,గంధం.పరంజ్యోతి,నారాయణ నాయక్, మహేశ్వర్ రెడ్డి,నీల స్వామి, వెంకట్ సాగర్, చిట్యాల. రాము, జోహెబ్ హుస్సేన్,రూప్లనాయక్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 2 ,పెబ్బేరు:**



గురువారం పెబ్బేరు పట్టణంలో సి ఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆపద కాలంలో పేద ప్రజలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం ఆయన తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు మన ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. బాధితులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే నిధులు మంజూరయ్యేలా ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు .తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని సీఎం సహాయనిధి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతూ కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. తమ కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి చెక్కులను అందజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాదయాత్ర స్వాములకు పండ్లు మజ్జిగ పంపిణీ

**టి మీడియా ,ఏప్రిల్ 2,ధర్మారం:**




హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల ధారణ ధరించి, జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనార్థం వెళ్తున్న భక్తులకు పీపుల్స్ యువసేన సోషల్ సర్వీస్ సొసైటీ అండగా నిలిచింది. పాదయాత్ర చేస్తున్న సుమారు 200 మంది స్వాములకు సంస్థ సభ్యులు మజ్జిగ,పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల సంజీవ రావు మాట్లాడుతూ.. కఠిన దీక్షతో,ఎంతో భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకోవడానికి కాలినడకన వెళ్తున్న స్వాములకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,క్షేమంగా వెళ్లి స్వామి వారిని దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన ధర్మారం మండల ఉపాధ్యక్షులు గాజుల తిరుపతి,వెల్గటూర్ ఉపాధ్యక్షులు బైకని నాగరాజు,జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్, సభ్యులు అరుకుటి రాజ్ కుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న రాయల

**టీ మీడియా, ఏప్రిల్ 2, ముదిగొండ**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన రావాలని ఆనాటి సీఎల్పీ నేత, ఈనాటి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారని తెలిపారు. పాదయాత్రలో అనేకమంది ప్రజల సమస్యలు తెలుసుకుని ఈనాడు ఆ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చిన 27 నెలలో ప్రజల సమస్యలు ఎంతవరకు తీర్చామని ఇంకా చేయవలసిన పనులు గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అట్టడుగు వర్గాల ప్రజలు కోరుకునేదే ఈ ప్రభుత్వం చేస్తుంది. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, పంట పండించేందుకు ప్రభుత్వం పెట్టుబడి



సాయం చేస్తుంది. రైతు పండించిన పంట కొనుగోలు చేయటంతోపాటు పంటకు బోనసిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు,పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు గ్రామీణ ప్రాంత ప్రజల కోసం వైద్యం అందుబాటులో ఉంచుతుంది. గ్రామసభల ద్వారా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని పోషిత ప్రణాళిక చేసేందుకు 99 రోజుల కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అనంతరం సర్పంచ్ కందుల బాలచందర్ మాట్లాడుతూ..గ్రామంలో చేపట్టిన పనులను గ్రామస్తులకు వివరించారు. సెక్రెటరీ స్రవంతి సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఉప సర్పంచ్ రాయ శ్రీనివాస్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, వార్డు మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన లో భాగంగా గ్రామ సభలు

**టీ మీడియా, ఏప్రిల్ 2, చిన్నంబావి:**



చిన్నంబావి మండల పరిధి లోని పెద్దదగడ, లక్ష్మీపల్లి, గ్రామాల తో పాటు పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దదగడ, గ్రామ సభ కు హాజరైన జిల్లా పంచాయతీ శాఖ అధికారి రఘునాథ్ రెడ్డి, గ్రామ సభ లో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులను గ్రామ సభలో తీర్మానం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పై విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారి రఘునాథ్ రెడ్డి, మండల ఎంపీడీవో రామస్వామి, పెద్దదగడ సర్పంచ్ భాస్కర్ యాదవ్, లక్ష్మీపల్లి సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ, మాజీ జెడ్పీటీసి కృష్ణ ప్రసాద్ యాదవ్, తో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## జివో 60నీ రద్దు చేయాలి : సిఐటియు

**టీ మీడియా ,ఏప్రిల్ 2 పెబ్బేరు :**

గురువారం పెబ్బేరు పట్టణ సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు గొల్ల ఉషన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జివో 60 పై మాట్లాడుతూ బ్రతుకు దెరువుకు ఉపాధి అవకాశాలు లేక ఫైనాన్స్ ల సహాయం తో ప్రైవేటు వాహనాలు కొనుగోలు చేసి



నడుపుకుంటుంటే జి వో 60తో మూలిగే నక్క పై తాటి కాయ పడ్డట్టు ఉందని అన్నారు ఇప్పటికే ఫైనాన్స్ కంతులు టాక్స్ లు టోల్ ఫీజులు డీజిల్ ధరలతో మరింత బ్రతుకులు భారంగా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

# 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### - లోక్‌సభ స్థానాల పెంపు బిల్లుపై చర్చ



**టీ మీడియా, ఏప్రిల్ 2 , ఢిల్లీ బ్యూరో :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. అయితే సభలను నిరవధికంగా వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

### సీఏపీఎఫ్-2026 బిల్లుకు ఆమోదముద్ర

అంతకుముందు కేంద్ర సాయుధ పోలీసు బలగాల కోసం ఉద్దేశించిన సీఏపీఎఫ్ ?జనరల్ అడ్మినిస్ట్రేషన్-2026 బిల్లుకు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదముద్ర వేసింది. బిల్లు ఆమోదం పొందిన వెంటనే సభ వాయిదా పడింది. అయితే అత్యవసర ప్రభుత్వ కార్యకలాపాల నిమిత్తం ఈ నెల 16న సభను తిరిగి ప్రారంభించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కోరినట్లు స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. సభ తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ ఉండవని స్పీకర్ స్పష్టం చేశారు.

### లోక్‌సభ స్థానాల పెంపు బిల్లుపై జరగనున్న చర్చ !

లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌ల నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.

### అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50శాతం పెంపు!

కాగా, ఇటీవల లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం పార్లమెంటు స్థానాలు 543 నుంచి 816కి చేరుతాయి. అదే సమయంలో 4,123 ఉన్న అసెంబ్లీ స్థానాలు 6,185 పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 ఎమ్మెల్యే స్థానాలు 263కి, అటు తెలంగాణ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి చేరుతాయి. మరోవైపు లోక్‌సభ స్థానాలు ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరగనుంది.

### 2029 ఎన్నికల్లో అమలుకు చర్యలు

అయితే, నియోజకవర్గాల సంఖ్య పెంచడానికి వీలుగా ముందుగా మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లులు తీసుకురాబోతున్నట్లు సమాచారం. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని తెలుస్తోంది.

ప్రాథమిక జనాభా లెక్కల వివరాలతోనే

కేంద్ర ప్రభుత్వం 2023 సెప్టెంబరులో ఆమోదించిన బిల్లు ప్రకారం 2034 నుంచి మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావాల్సి ఉంది. రాజ్యాంగ అధికరణలు 170(3), 81(3) ప్రకారం 2026 తర్వాత ప్రచురించే జనాభా లెక్కల ఆధారంగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిబంధన ఉంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును 2034 నుంచి అమల్లోకి తేవాలని భావిస్తున్నట్లు ఇదివరకు భావించారు.

# నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం

### ఇండియాపై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి ప్రశంసలు



**టీ మీడియా, ఏప్రిల్ 2 , ఢిల్లీ బ్యూరో:** భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి ప్రశంసలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

### 'ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారు'

దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బడుగుల పక్షాన నిలిచారని అబ్దుల్ మజీద్ హకీం వ్యాఖ్యానించారు. అయతుల్లా ఖమేనీ సంతాప సభకు భారత ప్రజలు స్వేచ్ఛతో వచ్చారని తెలిపారు. ఈ ప్రజలను ఎవరూ బలవంతం చేయలేదన్నారు. ఇది నమ్మకానికి, మానవత్వానికి, నైతికతకు భారత్ నిలయమని తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.

### ఖమేనీ సంతాప సభలో పాల్గొన్న అబ్దుల్ మజీద్

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడులే పశ్చిమాసియా సంఘర్షణకు దారితీశాయి. అయితే అయతొల్లా అలీ ఖమేనీ మృతికి వ్యతిరేకంగా భారత్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజాగా యూపీలోని లఖ్‌నవూలో అయతొల్లా ఖమేనీ సంతాప సభను ఏర్పాటు చేయగా, అందులో ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు కురిపించారు.

### అమెరికా-ఇజ్రాయెల్ కలిసి అకారణంగా ఇరాన్‌పై దాడులు : మొజ్తబా ఖమేనీ

మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని కోరారు. తమ దేశంపై అమెరికా- ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఆ రెండు దేశాలు ఇరాన్‌పై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులపై మండిపడ్డారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మొజ్తబా ఖమేనీ సందేశం ఇచ్చారు. దీన్ని ఇరాన్ ప్రభుత్వ రంగ మీడియాలో ప్రసారం చేశారు.

### 'ఆ దాడులతో ఇరాన్‌లో పర్యావరణం కూడా దెబ్బతింది'

యూఎస్- ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా దెబ్బతిందని మొజ్తబా ఖమేనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

అంతకుముందు జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌తో యుద్ధం గురించి అమెరికా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న రెండు, మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ప్రకటించారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని చెప్పారు. ఆ దేశ నేవీ, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకుపోయాయని వెల్లడించారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే ఆ దేశాన్ని రాతియుగానికి తీసుకెళ్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై నిర్దేశించు కున్న అన్ని లక్ష్యాలను పూర్తి చేసే దిశగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందని, వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు తాము దాడి చేయలేదని తెలిపారు. కానీ, అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామన్నారు. అమెరికా భద్రత కోసమే ఈ ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ప్రారంభించామని, యూఎస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని విమర్శించారు.